## యేసుక్రీస్తు అందరికీ ప్రభువు - అపో॥

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH


APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 9 ఎడిటర్ : వై. కనకరాజు డిశంబర్ 16-31 పేజీలు : 8 వెల : రూ. 5/-


## లోక రక్షకుడు



**ప్రభువైన యేసుక్రీస్తును లోకరక్షకుడుగా వివరిస్తూ వర్ణించిన ఈ వ్యాసం చదివి మీ అభిప్రాయాలను తెలియజేయండి.**

ప్రియులారా!

ప్రపంచంలో ఒకదేశం నుండి ఇంకొక దేశం, జాతి నుండి ఇంకొక జాతి, మతం నుండి ఇంకొక మతం తమ ఉనికి కాపాడుకొనుటకు అనగా రక్షించుకొనుట నేటి దినాలలో మనకు తెలియని సంగతేం కాదు. ఈ విషయమై అనేక సిద్ధాంతాలు, సమైక్యతలు, కూటమిగా ఎవరికి వారుగా ఏర్పడుట కూడా లోక విదితమే! మనకైతే బైబిలునందు లోకరక్షకుడు యేసుక్రీస్తు అని వ్రాయబడింది. దాన్ని బట్టి యేసుక్రీస్తు ఏదో ఒక దేశానికో, వర్గానికో, కులానికో, జాతికో లేక మతానికో రక్షకుడు అని తలచుటకు మనకు అవకాశం లేదు. ఆయన లోకరక్షకుడుగాన లోకాన్నంతయు ఆయనే రక్షిస్తారని భావించాలి. ఆయన రక్షణ ఎటువంటిదనేది తెలుసుకొంటూ ముందుకు సాగుదాం.

యేసుక్రీస్తు జననానికి ముందే దేవుడు (మనందరకును తండ్రి) తన దూత ద్వారా శుభవర్తమానమును మరియ భర్తయైన యోసేపునకు ప్రకటించారు. ఆ వర్తమాన వాక్యం...

**తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను** (మత్తయి 1:21.

పై వాక్య సారాంశము మనం గ్రహిస్తే తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించే రక్షకుడే యేసు అని తెలుస్తుంది. మానవులు దైవభీతి కలిగినచో పాపములు చేయకుందురు. అయినను లోకంలో శరీరాన్ని బట్టి అనేక ఆశలలో పడుటవలన అందరూ పాపం చేయుటకు ఆస్కారమేర్పడుతుంది. దేవుని నమ్మువారు కొందరు తమ మరణానంతరం దేవుని చెంతకు చేరాలని తలస్తూ పుణ్యకార్యాలు చేయుదురు. అవి తమను దేవుని చెంతకు నడిపిస్తాయని నమ్ముదురు. మరికొందరు రకరకాల బలులు సమర్పించి వాటి రక్తం చిందించుట వలన చేసిన పాపాలు పోతాయని తలస్తారు. ఏదేమైనప్పటికీ దైవచింతన కలవారు తమ పాపాలను బాపుకొనుటకే అధిక ప్రాధాన్యతనిస్తారు. యుక్తవయసులో వున్నవారు పాపాల విషయమై ఆలోచింపలేక పోవచ్చును గానీ కొంత వయసు వచ్చిన తరువాతైనా, వృద్ధాప్యంలోనైనా పాపాలను బాపుకొనుటకే ప్రయత్నిస్తారు అనేది నమ్మదగినదే! బైబిలునందు మానవులు తమంతట తామే పాపాలను పరిహరించుకోలేరని వ్రాయబడింది. ఎందుకనగా...

**ఏ బేధమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు** (రోమా 3:23)

పై మాట ఎంత అక్షరసత్యమో మనకు తెలుసు. అందరును పాపములు చేయువారే! అందువల్ల దేవుని 'మహిమ'ను పొందలేకపోవుచున్నామని తేటతెల్లమైంది. దేవుని మహిమనే మనము పొందకపోతే 'దేవుని' ఎట్లు చేరగలము? ఆలోచించండి! దేవునిని ఎట్లు పొందగలము.

అయితే కృపా కనికరములు గల దేవుడు మనలందరను రక్షించుటకు (పాపముల నుండి) తన ప్రియ కుమారుని లోకమునకు పంపి తన చిత్తము నెరవేర్చుకున్నారని మనకు తెలుసు. దేవుని చిత్తం మనం ఆయన చెంతకు చేరుటయే! ఆయన చెంతకు మనం చేరాలంటే మనం పాపులముగా ఉండరాదు. మన పాపాలు కడిగివేయబడాలంటే రక్తం చిందింపబడాలి. ఆ రక్తం పరిశుద్ధమైనదై ఉండాలి. అపుడే మనం పరిశుద్ధులమవుతాము. పాప క్షమాపణకు రక్తం అవసరమని బైబిలు సాక్ష్యమిస్తుంది.

**రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదనియు** సామాన్యముగా చెప్పవచ్చును (హెబ్రీ 9:22)

దేవుని వాక్యం చాలా సులువుగా చెప్తుంది మన పాపాలు క్షమించబడాలంటే రక్తం చిందించాలని. చిందింపవలసిన రక్తం మనదైతే అది మనకు క్షమాపణ తేలేదు. మనం పాపం చేయువారము కాబట్టి.


(2లో...)



**మీ... మా...**
**క్రైస్తవనాడులో**
**చందాదారులుకండి**
**సువార్తకు**
**సహకరించండి**
**ఆధ్యాత్మిక మేలు**
**పొందండి**


## సేవకులు క్రీస్తును తెలుసుకున్నప్పటి మొదటి స్థితి...

## క్రీస్తునెరిగిన తరువాత ఇప్పటి పరిస్థితి..

చదవండి! **క్రైస్తవులకు బైబిలే ప్రామాణికం** తెలుసుకోండి !!

## (అనేక) మినిస్ట్రీలు చేస్తున్నవి క్రీస్తు (బైబిలు)కు అనుకూలమా? వ్యతిరేకమా?

**సంచలనాత్మక వివరణలు జనవరి ద్వితీయార్థ 'క్రైస్తవనాడు' నుండి...**

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన**


(మొదటి పేజీ తరువాయి...)

పాపం చేయనటువంటి వారి రక్తం చిందింపబడాలి. అంతగా పాపం చేయకుండా జీవించు వారెవరని మనం ఆలోచిస్తే పరిశుద్ధ గ్రంథమైన బైబిలు నందు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే కనబడతారు. ఆయన మనకు మాత్రవే కాదు లోకానికిని ఆశ్చర్యకారణంగా, ఆలోచించు కారణంగా కనబడి, అనేకులను తన గురించి పరిశోధించునట్లు చేయుచున్నారనేది అందరకును తెలిసిన సంగతే! ఇందును బట్టి మనం దేవుని జ్ఞానగ్రంథమని, చరిత్రలో ఆధారాలు గల గ్రంథ మని నమ్ముతున్న బైబిలును అను దినం పరిశోధించి తెలును కోవాలి. యేసుక్రీస్తును గూర్చి వ్రాయబడిన మాటలను మనం ధ్యానిస్తే ఆయన పలికిన మాటగా దేవునితో ఆయన పలుకుచున్న మాటగా, ఈ లోకమందు ఆయన ప్రవేశించుచున్నప్పుడు ...

**బలియు అర్పణయు నీవు కోరలేదు గానీ నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణహోమములును, పాపపరిహారార్థ బలులును నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను - గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము దేవా- నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాననంటిని**

(హెబ్రీ 10:5-7)

మనందరం ఇప్పుడును, మరణించిన తరువాతను దేవుని వారముగా ఉండాలనేదే దేవుని చిత్తం. ఆ చిత్తాన్ని నెరవేర్చుటకు, మన పాపాలను కడిగివేయుటకు యేసుక్రీస్తు శరీరధారిగా వచ్చి, తన జీవితం దేవుని కొరకు అంకితం చేసి, పరిశుద్ధునిగా



జీవించి, తన పరిశుద్ధ రక్తంచే మన పాపాలను నిత్యం కడుగుతున్నట్లు మనం తెలుసుకుంటున్నాము.

మన పాపాలు యేసురక్తంతో కడగబడాలంటే మనలో కొన్ని అర్హత లుండాలి. లేనియెడల మనం క్రైస్తవులమని చెప్పుకొనిననూ ఆయన రక్తం మన పాపాలను కడుగదు. ఆ అర్హత ఏమిటో చూద్దాం.

**ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును**

(1 యోహాను 1:7)

ప్రియులారా! పై వాక్యం చదివి బాగుగా గ్రహించారనే నమ్ముతు న్నాము. మనం, మనం చేయు ప్రతి క్రియ వెలుగు ప్రకారమైనదేనా? వెలుగులోనున్నది అందరికినీ తేటతెల్లంగా కనబడ్తుంది. మరి మన క్రియలు అందరికినీ కనబడితే, చూచే అందరిచే ఆమోదయోగ్యంగా ఉంటా యా? లేక రహస్యంగానే ఉంచుట కును, ఉండుటకును అతిగా ప్రయాస పడుతున్నామా? మనకై మనం ఈ ప్రశ్నలు వేసుకుందాం. సరిచేసుకుం దాం. తండ్రియైన దేవుడు మనలను సాధనాలుగా ఏర్పరచుకొన్నారని నిరంతరం గుర్తుంచుకోవాలి. ఆయన పుట్టగానే రక్షకుడుగా ప్రకటింపబ డ్డారు (లూకా 2:11). ఎవరైనా పుట్టగానే వారేమవుతారో ఈలోకంలో ఎవరూ చెప్పలేరు. కానీ మనకైతే దేవుడు తన కుమారుడైన క్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయించి బయలుపరచారు.

ఆయన గూర్చి అనుదినం ధ్యానిస్తున్న మనమే ఆయన మనకు మాత్రమే రక్షకునిగా తలచక ఆయన అందరికినీ రక్షకుడని ప్రకటింపబద్ధ లమైయున్నాము. బైబిలునందున్న ప్రతి ప్రవచనం క్రీస్తునందు ఎట్లు నెరవేరుట చూచామో అట్లే క్రీస్తును గూర్చి ప్రతిమాట చరిత్రలో నెర వేరుట చూస్తున్నాము. మనం ప్రకటించే సువార్త వాక్యానికి దేవుడు నాటి నుండి నేటివరకు అనేక ఆధారాలను బయలుపరుస్తూనే ఉన్నాడు. అవి లేఖనాలకు బలం చేకూరుస్తుండగా యేసుక్రీస్తు మనకు మాత్రమే కాదు అందరికిని వారి వారి పాపాల నుండి రక్షించేవారని ప్రకటించాలి.

**ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు; సర్వ లోకమునకు శాంతికరమై యున్నాడు** (1 యోహాను 2:2)

ప్రియులారా! బైబిలును కలిగి వున్న మనందరమును యేసుక్రీస్తును లోకరక్షకునిగా ప్రకటించాలి. లోకంలో గల మానవులందరూ ఆ దేవుని కుమారులేయని, మనందరకు దేవుడే తండ్రియని, మనదంతా ఒకే కుటుంబమని, ఆ కుటుంబానికి యజమాని దేవుడేయని, ఆ దేవుని జ్యేష్ఠ కుమారుడే ప్రభువైన యేసుక్రీస్తని ప్రకటింపబద్ధులం.

**తండ్రి (దేవుడు) తన కుమారుని (యేసుక్రీస్తు)ని లోకరక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము** (1 యోహాను 4:14)

యోహానుచే పరిశుద్ధాత్మ దేవుడు ఆనాడు వ్రాయించిన వాక్యం మీరు చదివారు. వారు యేసును 'చూచి' సాక్ష్యమిచ్చారు. చూడక నమ్మి ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చువారు భవిష్యత్తులో ఉంటారనే భవిష్యత్ జ్ఞానమెరిగిన దేవుడు చూడక నమ్మినవారు ధన్యులు అని బైబిలునందు వ్రాయించారు. అందును బట్టి ప్రభువును శరీరధారిగా చూడక పోయిననూ వాక్యరూపేణా చూస్తూ, పరిశోధిస్తూ తెలుసు కుంటూ అనేకులకు సాక్ష్యమి చ్చుచూ ధన్యులుగా ఉందాము. ప్రభువు వాగ్దాన వారసులముగా మారుటకు ఇష్టపడి ధన్యులవుదాం. మనవలన వినిన వారందరూ బైబిలునందున్న ఈ క్రింది వచనం పలుకునట్లు చేయగలిగితిమా తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తుని మన జీవితాలలో పొందినట్లు భావించవచ్చును. మన మాటలను వినినవారందరు మనతో...

**మా మట్టుకు మేము విని, యీయన (యేసుక్రీస్తు) 'నిజముగా లోకరక్షకుడని' తెలిసికొన్నామనిరి** (యోహాను 4:42)

పై విధంగా మన జీవితాలలో కొందరి చేతనైననూ అనిపించ గలిగినట్లు జీవించుటయే క్రైస్తవ జీవితం. మన జీవితాలకు అంతటి భాగ్యం ప్రభువు దయచేయును గాక!

– ఆమెన్ (అట్లవును గాక)

యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు (యెషయా 40:31)

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# క్రైస్ట్ గ్లోరియస్ చర్చ్




ఆరాధాన సమయం ఉ॥10 గం॥లకు

రైల్వే న్యూకాలనీ,
నరేంద్రనగర్,
డోర్ నెం. 44-45-40/3,
విశాఖపట్నం

చర్చిప్లేస్ : అగనంపూడి విశాఖపట్నం - 530 021, సెల్ : 9985165112, ఫోన్ : 6514429

## జరగబోవు కార్యక్రమాలు

**32వ ఆం.ప్ర. రాష్ట్ర మిషనరీ మహాసభలు & 42వ జాతీయ మిషనరీ మహాసభలు**

ఇండియన్ ఇవాంజిలికల్ మిషన్ ఆధ్వర్యంలో 2007 జనవరి 11 నుండి 14 వరకు, విశాఖపట్నంలోని టింపని స్కూల్, సిబిఎం కాంపౌండ్‌లో జరుగును. ముఖ్యప్రసంగీకులు : డా॥ రిచర్డ్ హోవెల్, డా॥ డీనోద్‌తంగ్
వివరాలకు : రెవ.పి.వి.ప్రసాద్, సెల్ : 9866132636

**విమోచన మహోత్సవములు**

2007 జనవరి 11 నుండి 14 వరకు విశాఖపట్నం, గాజువాక, జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడును. వాక్యోపదేశకులుగా డా॥సుధీర్ కె.మహంతి, డా॥పాల్ ఆర్.ఆల్సన్, రెవ.బాబ్ బెర్‌నార్డ్ విచ్చేస్తున్నారు. వివరాలకు: సిఎల్.సి.చర్చి, శ్రీనగర్, గాజువాక, విశాఖ-26ను సంప్రదించవచ్చు.

**2వ పస్కా పండుగ**

2007 జనవరి 7,8,9 తేదీల్లో విశాఖపట్నం, మనోరమ థియేటర్ ఎదుట గల దిడ్డి జగన్నాథరావు కళ్యాణమండపంలో ఈ పండుగలు నిర్వహించబడును. ఈ కూటముల్లో 'ప్రకటన గ్రంథము'పై, గౌరవాధ్యక్షులు శ్రీ యర్రా సత్యానందం విచ్చేస్తున్న ఈ సభలకు, బ్రదర్ దైవాజ్ఞ గారు వాక్యపరిచర్య చేసి రోగుల కొరకు ప్రార్థిస్తారు.
ఆహ్వానించువారు : దైవాగ్ని మినిస్ట్రీస్, వైజాగ్,
సెల్ : 9866963752, 9849297525

**ఎల్‌రోయి సువార్త పండుగలు**

2007 జనవరి 5,6,7 తేదీల్లో గాజువాక పాతట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర ప్రతిరోజూ సాయంత్రం 6 గం॥ల నుండి ఈ కూటములు జరుగును. ప్రసంగీకులు: రెవ.విల్సన్ జోసెఫ్ (దుబాయ్), ప్టాసర్ టి.బి. జోసెఫ్; బ్రదర్ పి. ఇమ్మానుయేల్ మను స్తుతి ఆరాధన చేస్తారు.
ఆహ్వానించువారు : ఎల్‌రోయి చర్చి సభ్యులు, పెద్దలు,
ఫోన్ : 9393111953, 9393118740;
వివరాలకు : రెవ.ఎల్.సామ్యూల్, ఫోన్ : 92901 27964

## విజయనగరం, చీపురుపల్లిలో డిశంబర్ 31 రాత్రి జరిగిన కూటమి

చీపురుపల్లి శేరిపేట గ్రామంలో క్రీస్తు సంఘం బ్రదర్ సి.హెచ్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో డిశంబర్ 31 రాత్రి క్రొత్త సంవత్సరానికి స్వాగత వేడు కలు ఘనంగా జరిపారు. బ్రదర్ సూర్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో క్రీస్తు సంఘం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, సువార్త ప్రకటిస్తుంది. క్రీస్తు సంఘం శేరిపేటలో స్థాపించినప్పటి నుండి సూర్యనారాయణ దంపతులు సువార్త చేస్తూ, విశ్వాసులను క్రీస్తుకొరకు ఏర్పరచుటకు అనేక శ్రమలు పడినట్లు సంఘస్తులు చెప్పారు. సంఘంలో పిల్లల నుండి పెద్దల వరకు అందరూ రాత్రి అంతయూ ప్రభువును ఘన పరుస్తూ గడిపారు. వాక్యోపదేశం చేయుటకు 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై.కె.రాజును ఆహ్వానించారు. ఎడిటర్ కార్యక్రమానికి హాజరై గ్రామస్తులకు అర్థమగు రీతిన క్రీస్తుసువార్తను ప్రకటించారు. ఎడి టర్ వై.కె.రాజు మాట్లాడుతూ 'క్రైస్తవనాడు'ను స్థాపించక మును పు సువార్తికునిగా చీపురుపల్లి అనేకసార్లు దర్శించినపుడు బ్రదర్ సూర్యనారాయణ దంపతులు




వారింటిలో ఆతిథ్యమిచ్చినట్లు చెప్పారు. బ్రదర్ సూర్యనారాయణ దంపతులు వారి ఏకైక కుమారుడు సి.హెచ్.జాన్ సంఘస్తుల ఎదుట, ఊరినందు మంచి సాక్ష్యం కలిగి ప్రభువుకు మహిమగా జీవిస్తున్నారని ఆ ప్రాంతవాసులు చెప్పారు. వారు కడుబీదలైననూ, ఆతిథ్యమిచ్చుటలో ఘనులని ఎడిటర్ సంఘమందు సాక్ష్యమిచ్చారు.

బ్రదర్ సూర్య నారాయణ ఆయన కుమారుడు జాన్ ఇరువురూ కష్టపడి పనిచేస్తూ కుటుంబపోషణ గావించుకుంటూ సంఘాభివృద్ధికై పాటుపడుట ఎంతైనా అభినందించ దగినది.

– కె.నిత్యానందం, చీపురుపల్లి

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 9 డిశంబర్ 16-31, 2006

## ప్రభువునందు గుర్తుంచుకునే 'క్రీ॥శ॥ 2006'

తండ్రియైన దేవుని కృపవలన క్రీస్తు శకం 2006 సంవత్సరాన్ని నా గమ్యం మార్చుటకు వాడుకొన్న దేవునికి స్తోత్రములు, నాచేతనయినంతమట్టుకు కరపత్రాలు వ్రాస్తూ అనేకులకు పంచుతూ సువార్తచేయు నన్ను "క్రైస్తవనాడు" పత్రిక ద్వారా ఆంధ్ర అంతటా అనేకులకు పరిచయం చేయుటకు క్రీ॥శ॥ 2006ను ప్రభువు ఏర్పాటుచేసుకున్న విధానాన్ని బట్టి ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రములు. ఆయన చేసిన ఉపకారములను మరువకుండా మాబాధ్యతను నిరంతరం గుర్తుంచు కుంటున్నాము. దేవుని జతపనివారమైన నేను, నాసహోదరులు పత్రిక అభివృద్ధికై ఆంధ్ర అంతటా ప్రయాసపడుతున్నాము. ఇందువిషయమై మీ..మీ... ప్రార్ధనావసరతలు మాకెంతో అవసరం. కాబట్టి మీ ప్రార్ధనలలో మమ్మును గుర్తుంచుకుంటారని ఆశిస్తున్నాము. క్రీస్తునందు ప్రసిద్ధులైన బిషప్ కె.జాన్‌పీటర్ మరియు వారు స్థాపించిన యు.పి. ఎఫ్ వారికిని, నాముఖపరిచయంలేని అపో॥ అద్దంకి రంజిత్ ఓఫిర్, రెవ.ఎమ్.ఎ.పాల్, రెవ. సుధీర్‌కుమార్ మొహంతి, యెహోషువా కమలాకర్, డా॥లూక్ వంటి వారికి నన్ను పరిచయం చేయుటకు ప్రభువు ఏర్పరచిన సంవత్సరం క్రీ॥శ॥ 2006. ఇదంతయూ నా బాధ్యతను పెంచుటకు ప్రభువునందు ఎదుగుటకు, పత్రికను అందరకు ఆమోద యోగ్యంగా మేలుకరంగా తీర్చిదిద్దుటకు దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తూ నా శాయశక్తులా నిలబెట్టు కొనుటకు నావంతు ప్రయత్నం నేను చేస్తాను. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆశిస్తూ క్రీ॥శ॥ 2006ను గుర్తుంచుకుంటూ క్రీ॥శ॥ 2007కు ప్రభువునందు ఆనందోత్సాహాలతో స్వాగతిస్తున్నాము.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

**నీతిని బట్టి తీర్పు తీర్చుచు హృద యాంతరింద్రియములను శోధించువాడు. సైన్యములకు అధిపతియగు యెహోవాయే (తండ్రియైన దేవుడే).** -యిర్మియా 11:20.

**యేసు వారి "ఆలోచన యెరిగి" మీరు మీ హృదయములలో ఏమి ఆలోచించుచున్నారు?** లూకా 5 : 22

ప్రియులారా!

బైబిలునందున్న పై రెండు వచనముల వంటి భావమునిచ్చు వచనాలు అనేకం. వాటిని సామాన్యులు చదువునప్పుడు ఆశ్చర్యకరంగా వారికి కనిపిస్తారు. ఎందుకంటే ఎవరైనా కంటికి కనబడే వాటిని ఎరుగగలరు కాని కనబడని వాటిని ఎట్లెరుగుదురు అనే సంశయం కలుగుట సహజం. ఆనాటి ప్రాచీన మానవులు చూడలేని అనేక శరీరంలోగల అంతర్భాగాలను నేటి ఆధునిక మానవులు చూడగలుగుచున్నారు. శరీరధారులైన మనం మన శరీరాన్ని ఏ విధమైన కోతకు లోను కానీయక అందున్న అంతర్భాగాలను పరీక్షించు విజ్ఞాన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి వున్నాము.

ఉదా : ఎక్సరే, సి.టి.స్కేన్ మొదలగు అనేక వైద్య పరికరాలు.

క్రీ॥శ॥ 1895లో ఎక్సరే కిరణాలు 'రాంట్‌జన్' కనిపెట్టారు. ఎక్సరే వైద్యశాస్త్రంలో పెనుమార్పులకు కారణమైంది.

శరీర ధారులైన మనము మనకున్న తెలివితో శరీరానికి శ్రమలేకుండా అంతర్భాగాలను పరీక్షించు యంత్రాలను కనిపెట్టాము. "ఆత్మయైన దేవుడు" మన శరీరాన్ని నడిపే శక్తి గల ఆత్మను మనకనుగ్రహించారని బైబిలు చదువువారికి తెలిసిన సంగతే! ఆత్మయైన దేవుడు ఆత్మ సంగతులను పరీక్షించలేడా? ఖచ్చితంగా పరీక్షించును.

**మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును**
(1సమూ 16:7)

**నీ ఆత్మనుండి నేనెక్కడికి పోవుదును**
(కీర్త 139:7)

దేవుని శక్తిని మనం తెలుసుకొనుటకు మాత్రమే లేఖనాలను బలపరచు యంత్రాలు ఆవిష్కరించబడు తున్నాయని అటువంటి జ్ఞానాన్ని మానవులకు దేవుడే ఇస్తున్నాడని క్రైస్తవులు నమ్ముట తప్పుకాదు సుమా! మానవులు ఎటువంటి అద్భుత ఆవిష్కరణలు చేసినను అవి దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే, ఆయాకాలాల, సమయాలను బట్టి దేవుడే తనశక్తిని బయలుపరచుకొనుటకు, లేఖనాలను బలపరచుటకు మానవులకు జ్ఞానాన్ని ఇస్తున్నట్లు నిరూపింపబడుచున్న బైబిలు నందున్న వచనాలను బట్టి మనం అనుదినం ఆనందించవలసినవారమై యున్నాము. మన పిల్లలకును బైబిలు దేవుని జ్ఞానమని, అందులేని సంగతులేవియు ఇలలో లేవని, మనమేమి కనిపెట్టినను అవన్నియును దేవుని అనంతజ్ఞానంలో కొంతేనని తెలియజేయు వారమైతిమా అది మనకును, మనపిల్లలకు ఆశీర్వాదమవుతుంది. చదువు నందు ఆసక్తి ఉన్న పిల్లలు బైబిలునందున్న విజ్ఞానదాయక విషయాలను తెలిసికొని వారి స్నేహితులకును తెలియపరచుటకు అవకాశమిచ్చు వారమవుతాము. శరీరధారులు శరీర అంతర్భాగాలను ఎరుగునట్లు చేసిన జ్ఞానాన్నిచ్చిన దేవుడు ఆత్మయైయున్నాడు. **ఆత్మను మానవనేత్రాలు చూడలేవు. మానవ నేత్రాలు ఆత్మను చూసే విధంగా దేవునిచే నిర్మింపబడలేదు. మనలను ఎల్లప్పుడు స్పృశించే గాలినే చూడలేని మానవులు ఆత్మను చూచామని చెప్పుకొనుట అమాయకత్వం, అవివేకం, పరులను మోసగించుట, మనలను నిత్యం పరీక్షించు దేవుని ఎదుట ఉన్నామని భయం కలిగి ఉండాలి.** ఆత్మయైన దేవుడు మనలను ఎల్లప్పుడును పరీక్షించుచున్నాడు. మన హృదయాంతరంగాలను పరీక్షించుచున్నాడు. మనుష్యులను మభ్యపెట్టగలం కాని దేవుని మభ్యపెట్టలేము. సదాకాలము తోడైయున్న క్రీస్తు అప్పటినుండి ఇప్పటివరకును మన హృదయాలలో ఏమి ఆలోచించుచున్నామో ఎరిగిన వారు జాగ్రత్తపడదాం.

ప్రార్థించండి! పాల్గొనండి !! దైవాశీర్వాదాలు పొందండి!!

దేవుని యొద్దకు రండి అప్పుడాయన మీ యొద్దకు వచ్చును (యాకోబు 4:8)

క్రీస్తు రక్షణ సువార్త మహాసభలు

తేదీలు :
2007 జనవరి 18 నుండి 19 వరకు
ప్రతిరోజూ ఉదయం 10 గం॥లకు
మరియు సాయంత్రం 6.00 గం॥లకు

స్థలం : ఎ.ఎం.ఎ.ఎల్. కాలేజీ రోడ్, కృష్ణాపురం క్రీస్తు ఆరాధన మందిరం దగ్గర



మధుర సంగీతం :
జెఎఫ్‌డి సిలోమ్ స్తుతి సుమాంజలి
(విశాఖ)

గాయకులు :
బ్రదర్ కోర్నివియస్,
హైదరాబాద్

వాక్యోపదేశకులు :
రెవ. వి.స్టీవెన్ గారు (విశాఖ)
దేవుని ఆత్మతో బలముగా వాడబడుచున్న దైవజనులు

ప్రేమతో ఆహ్వానించువారు :
డి. దాసుబాబు
మరియు సంఘసభ్యులు,
క్రీస్తు ఆరాధన మందిరము, క్రిష్ణాపురం,
కన్వీనర్ : పాస్టర్ డి.దేవదాస్,
సెల్ : 9391282774

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# ప్రభువైన యేసుక్రీస్తు నామమునకు మహిమ కలుగునుగాక

## అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను. (1కొరింథీ 1:31)

నిజమే ప్రియులారా, ఎవరైనా ఈ లోకంలో అతిశయించారు అంటే అది ప్రభువును బట్టియే అతిశయించాలి. ఎందుకంటే ఆయన వాక్యము ఇలా బోధిస్తుంది.

"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. జ్ఞాని తన జ్ఞానమును బట్టియు, శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయింపకూడదు. ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమిమీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలుసుకొనుటను బట్టియే అతిశయింపవలెను. అట్టివారిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు." యిర్మీయా 9:23,24)

ఈ లోకంలో నీతి న్యాయములు జరిగించే దేవున్ని మనం గ్రహించాలి. అలా గ్రహించిన వారినిబట్టి నేనందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఆయన ఈ లోకానికి వచ్చిన కారణమును ప్రవక్తయైన యెషయా ద్వారా పలికించాడు.

"ప్రభువైన యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది. దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను నేనానందించువాడనని యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును, చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకు ఆయన వచ్చియున్నాడు" (యెషయా 61:1)

ఇక్కడ మనం గమనించినట్లయితే దీనులనిన, దిక్కులేనివారనిన, బాధలతో నలిగిపోవుచున్నవారనిన, బంధింపబడినవారనిన ఆయనకు ఎంత ప్రేమో పై వాక్యమును బట్టి గమనించగలము. అంతేకాకుండా మరొక వాగ్దానములతో కూడిన వాక్యము...

"మహా ఘనుడును, మహోన్నతుడును, పరిశుద్ధుడును, నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించువాడను. అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారియొద్దను దీనమనస్సుగలవారి యొద్దను నివసించుచున్నాను" (యెషయా 57:15)

ప్రియులారా, ఆయన ఆలోచనా విధానము గమనించినట్లయితే ప్రతిఒక్కరు వినయ విధేయత కలిగి, వారు ఎంతటి వారైన ఆయన యెదుట దీనమనస్సు కలిగియుంటే ఆయన తన మహోన్నతమైన పరిశుద్ధ స్థలము విడిచిపెట్టి వారిలో నివసిస్తానని ప్రవక్తద్వారా తెలియజేయుచున్నారు. ఆ మహామహుని ఆలోచన అలా ఉండుటచేత ఆయన శిష్యులతో ఇలా అంటున్నారు.

"బీదలైన మీరు ధన్యులు. దేవుని రాజ్యము మీది. ఇప్పుడు ఆకలిగొనుచున్న మీరు ధన్యులు. మీరు తృప్తిపరచబడుదురు. ఇప్పుడు ఏడ్చుచున్న మీరు ధన్యులు. మీరు నవ్వుదురు" (లూకా 6:20,21)

దేవుడు తన మహా జ్ఞానమునుబట్టి ముందుగానే తన శిష్యులుగా ఉన్నవారికి భవిష్యత్ పరిస్థితిని చెప్పగలిగారు. ఒకవిధంగా మనం గమనించినట్లయితే చాలామంది బీదవారు అనేకమైన బాధలతో నలిగిపోవుచున్నవారు ప్రభువైన యేసుక్రీస్తును తమసొంత రక్షకునిగా అంగీకరిస్తారు. ఈ విషయము తెలియక అనేకమంది అనగా అన్నివిధములుగా సమృద్ధి కలిగినవారు, బీదలైనవారే ఈ దేవున్ని అంగీకరిస్తారని అనుకుంటారు. నిజమునకు ఇటువంటివారినే దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తుతో సమానంగా చూస్తున్నాడని వారికి తెలియదు. ఈ లోకంలో ఉన్నటువంటి ఘనతా, ప్రతిష్టలు శాశ్వతమైన ఆనందమును కలిగించలేవు. అయితే మరి శాశ్వతమైన ఆనందము ఎవరికి కలుగుతాయి! ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి ఆయన నామమందు బాప్తిస్మము పొందిన వారికేగదా, అందుకే దేవుడు అ.పొ.పౌలు ద్వారా ఇలా వ్రాయించారు.

"సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోకరీతిని జ్ఞానులైనను, ఘనులైనను గొప్పవంశమువారైనను అనేకులు పిలువబడలేదు." (1కొరింథీ 1:26)

గనుక ఈ లోకాన్నిబట్టి ఉప్పొంగేవారికి ఆయన రక్షణ రావడం చాలా కష్టం. అందుకే ఆయన శిష్యులవైపు చూచి బీదలైనా...మీరు ధన్యులు, దేవుని రాజ్యము మీది. ఈ లోకరీతిగా ఎందుకు పనికిరానివారికి అనగా ఎన్నికలేనివారికి దేవుడు తన రక్తమిచ్చి కొనుక్కొని తన సొత్తుగా చేసుకొని దేవుని రాజ్యమునకు వారసులుగా చేయుచున్నాడు. కావున వారు దేవుడు చేసిన మేలునుబట్టి కృతజ్ఞత కలిగి దేవుడే మాకు తోడుగా ఉన్నాడని సంతోషించి ప్రభువును బట్టి ఇలా మాట్లాడుతున్నాడు.

"అయ్యో, ధనవంతులారా, మీరు (కోరిన) ఆదరణ మీరు పొందియున్నారు. అయ్యో యిప్పుడు (కడుపు) నిండియున్నవారలారా, మీరాకలిగొందురు. అయ్యో యిప్పుడు నవ్వుచున్నవారలారా, మీరు దు:ఖించి యేడ్తురు. (లూకా 6:24,25)

ఈ వాక్యమునుబట్టి మనం గమనించినట్లయితే అయ్యో...ధనవంతులారా, అని ప్రభువు అంటున్నారు అంటే వారు భవిష్యత్‌లో ఎంత ఘోరమైన పరిస్థితిలోనికి చేరుకుంటారో దానిని ప్రభువు ముందే గ్రహించి అలా సంబోధిస్తున్నారు అదే బీదవారికైతే, బీదలైన మీరు ధన్యులు, దేవుని రాజ్యము మీది" అంటున్నారు. ఒకవ్యక్తి యొక్క దినములన్నియు ఆయనకు తెలిసేయున్నవి కాబట్టి ఆయన ఇంత ఖచ్చితంగా తెలియజేయుచున్నారు.

"నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను నియమింపబడిన దినములలో ఒక్కటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను" (కీర్తనలు 139:16)

అంటే బీదలైనవారు దేవుని దృష్టిలో ఎంత ప్రీతి పాత్రులో మనము గ్రహించగలము. అందుకే ఆయన ఇలా అంటున్నారు.

"మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము" (లూకా 16:15)

వారు ఉన్నటువంటి హోదానుబట్టి, సిరిసంపదలనుబట్టి, సమృద్ధి జీవితాన్నిబట్టి అనేకమంది వారిని ఘనంగా చూస్తారు. నిజమునకు దేవుడు వారిని చూచి చాలా అసహ్యపడతాడు, కోపము కూడా పడతాడు. ఎందుకంటె దేవుడు అంత గొప్పగా వారిని ఈ లోకంలో ఉంచినది దేవున్ని మహిమపర్చడానికి, లేక ఆయన గొప్పను అనేకమందికి తెలియపర్చడానికి, ఈ గొప్ప సత్యాన్ని చూడండి.

"నీవు సర్వసమృద్ధి కలిగియుండియు నీవు సంతోషముతోను హృదయానందముతోను, నీ దేవుడైన యెహోవాను నీవు దాసుడవుకాలేదు. గనుక ఆకలి దప్పులతోను, వస్త్రహీనతతోను, అన్ని లోపములతోను యెహోవా నీ మీదికి రప్పించు నీ శత్రువులకు దాసుడవగుదువు వారు నిన్ను నశింపజేయువరకు నీ మెడమీద ఇనుపకాడి యుంచుదురు" (ద్వితీయె 28:47,48)

గనుక ఇటువంటి దేవుని తీర్పుకు గురి కాకుండునట్లు ఈ సర్వసమృద్ధి కలుగజేసిన దేవునికి కృతజ్ఞత కలిగి జీవించాలి. అందుకే అ.పొ.పౌలుగారు తిమోతికి నీవు ధనవంతులైనవారితో ఇలా ప్రకటించమని తెలిపారు.

"ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులుగాక అస్థిరమైన ధనమందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగ దయచేయు దేవుని యందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాలమునకు మంచి పునాది తమ కొరకు వేసికొనుచు, మేలుచేయువారును, సత్‌క్రియలు అను ధనముగలవారును, ఔదార్యముగలవారును, తన ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము" (తిమోతి 6:17,19)

వాక్యము ఇలా బోధిస్తుండగా ఈ లోక దృష్టిలో ధనవంతులైనవారు వాక్యానుసారముగా జీవించినట్లయితే దేవుని దృష్టికి నీతిమంతులుగా ఉంటారు. అంతేగాని నాది నాది అనుకున్నవారితో దేవుడు ఒక ఉపమానము తెలుపుచున్నారు.

**"ఒక ధనవంతుడు భూమి సమృద్ధిగా పండెను అప్పడతడు నా పంట సమకూర్చుకొనుటకు నాకు స్థలము చాలదు గనుక నేనేమి చేతునని తనలో తానాలోచించుకొని నేనీలాగు చేతును. నా కొట్లు విప్పి, వాటికంటె గొప్పవాటిని కట్టించి, అందులోనా ధాన్యమంతటిని నా ఆస్తిని, సమకూర్చుకొని, నా ప్రాణముతో ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది. సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పకొందుననుకొనెను. అయితే దేవుడు వెర్రివాడా, యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు. నీవు సిద్ధపరచినవి ఎవనివగునని అతనితో చెప్పెను. దేవుని యెడల, ధనవంతుడు కాక తమ కొరకు సమకూర్చుకొనువాడు అలాగుననేయుండునని చెప్పెను. (లూకా 12:16,21)**

(ఇంకా వుంది)

# ఎయిర్‌పోర్టు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో 'వస్త్రాన్నదానాలు'



ఎయిర్‌పోర్టు బాప్టిస్టు చర్చి, కంచరపాలెం, విశాఖపట్నం తరపున సంఘపెద్దల ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల బీదలకు వస్త్రాలు పంచి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చర్చినందు ఉదయం వాక్యోపదేశంలో క్రీస్తు చేసిన కార్యములను చక్కగా వారికి వివరించారు. అనంతరం సంఘాధ్యక్షులు బ్రదర్ ఎం. దేవానంద్, కార్యదర్శి బ్రదర్ ఎం.వి. సాల్మన్‌రాజు, కోశాధికారి అజారి ఏలియా, సంఘకాపరి రెవ.డా॥ఎం.వి.లివింగ్ స్టన్, పాస్టర్ రూప్‌కుమార్ ప్రభృతులు పాల్గొన్నారు. ఉదయం 9 గం॥ల నుండి మధ్యాహ్నం అన్నదానం వరకు కార్యక్రమాల్ని క్రమంగా జరిపి ప్రభువును మహిమ పరిచే విధంగా జరిగించిన సంఘవారు ఎంతైనా అభినందనీయులు. ఇటువంటి కార్యక్రమాలు జరిగించుట వారికి ఆనవాయితీ అని కార్యక్రమం జరిగిన విధానాన్ని చూసినవారు సులువుగా తెలుసుకొనుటకు అవకాశముంటుంది. వారు మరెన్నో కార్యక్రమాలు ప్రభువుకు మహిమగా జరిపించుటకు తగు అవకాశం, శక్తి కొరకు మనందరమును ప్రార్థింపవలసిన అవసరత ఎంతైనా ఉంది గాన ప్రార్థిద్దాం!



# అనకాపల్లి టి.సిరసపల్లిలో క్రిస్మస్ సంబరాలు

టి.సిరసపల్లిలో పాస్టర్ కొలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ప్రభుదాస్ మరియు బాలుప్రసాద్‌లు వాక్యోపదేశం చేశారు. క్రిస్మస్ ఆరాధన సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరిగింది. కొలగాని శ్రీనివాసరావు ఏవిధముచేతనైననూ క్రీస్తును ప్రకటించాలనే ఆశయం కలవారు. అందువల్ల ఆయన వీలున్నప్పుడల్లా సువార్తికులను టి.సిరసపల్లి గ్రామానికి రప్పించి, అక్కడున్న ప్రజలకు క్రీస్తును ప్రకటింపజేస్తుంటారు. తనకున్నంతలోనే సేవకుల ద్వారా విశ్వాసులకు, ఊరి వారికి క్రీస్తును తెలియజేస్తున్నానని, అలా చేయుట తనకెంతో ఆనందాన్నిస్తుందని చెప్పారు. క్రిస్మస్ ఆరాధనలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ దంపతులు పాల్గొన్నారు. పాస్టర్ మరియు 'క్రైస్తవనాడు' పత్రిక స్టీల్‌ప్లాంట్, అనకాపల్లి ప్రాంతాలు చూసే వి.ప్రసాద్‌పాల్, పాస్టర్ కె.మోహన్‌రాజు ప్రభృతులు ప్రార్థనలో నడిపించారు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ క్రిస్మస్ గ్రీటింగ్స్ అందించారు.

# బిషప్ కె.ఆర్.సింగ్ స్థాపించిన యుసిఐఎం వారి క్రిస్మస్ వేడుకలు



విశాఖపట్నం, తాటిచెట్లపాలెం, కృపానందం కాలనీ ప్రాంతమందు నెత్న్యా చర్చి ఆధ్వర్యంలో రెవ. హెచ్. ఐజక్ నేతృత్వంలో క్రిస్మస్ నాటిక, వేడుకలు ఘనంగా జరిగాయి. ఆరుబయట వేదిక ఏర్పాటు చేసినందున పరిసర ప్రాంతవాసులనేకులు వేడుకలను తిలకించుటకు అవకాశమేర్పడింది. సంఘస్తులు అందరూ కూడి చేసిన ఏర్పాట్లు చూసేవారికి వేడుకగా కనిపించాయి. ఈ వేడుక పరిసర ప్రాంతాలకు క్రిస్మస్ తీసుకొచ్చిందని ఉన్నవారందరూ తలచారు.

# చాకిరేవు

- ఎడిటర్

# డిసెంబర్ సందడి!

ప్రియులారా!

నేడు అనేక ప్రాంతాలలో అనేకమంది క్రైస్తవులు "డిసెంబరు నెలంతా" ఎంతో ఉత్సాహంగా సంతోషంగా సందడిగా జరుపుకొనుట తెలిసిందే. ఇక్కడొక సంగతి మనమంతా ఆలోచించాలి. క్రైస్తవులు సంవత్సరం "మొదటి క్షణం" నుండి "చివరి క్షణం" వరకు ఎల్లప్పుడూ ఆనందించాలా? ఏడాదిలో ఒక నెల మాత్రమే ఆనందించాలా? ఆలోచించండి! సంవత్సరం పొడుగునా ఆనందించే వారే నిజ క్రైస్తవులు. ఒక నెలంతా సంబరాలు, కూటములు, ఆరాధనలు ముమ్మరంగా జరుపుకొని మిగిలిన పదకొండు నెలలూ అదేవిధంగా జరుపకపోవుట మనకు తెలిసిన సంగతే. ఒక నెలకే అంత ప్రాముఖ్యత ఎందుకు? మిగిలిన నెలలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేక పోతున్నామని ఆలోచించువారు ఎందరుంటారు? అలా ఆలోచించి సంవత్సరమంతా ఆయనను ఆరాధిస్తూ కుటుంబ సమేతంగా అనేకులతో కలసి మెలసి క్రీస్తును ప్రకటిస్తూ, ఆయనను మరెక్కువగా తెలుసుకొనుటకు నిత్యం బైబిలు చదువువారే క్రీస్తు నెరిగిన క్రైస్తవులు. అంతేగాని ఒక నెలంతా ఆనందోత్సాహాలతో గడిపి మిగిలిన నెలలన్నీ సాదాసీదాగా గడిపే వారు క్రైస్తవులనిపించుకుందురా? కుటుంబాలలో పెద్దలు ఆవిధంగా చేయుట చిన్ననాటి నుండి చూచిన పిల్లలపై ఆ నెల తాలూకా ముద్రలు బలంగా నాటుకొని ఉంటాయనుట సహజాతి సహజం. వారు పెద్దవారైన తరువాత అదే క్రమాన్ని అనుసరించు వారిగానే ఉంటారనేది వాస్తవ దూరం కాదు. డిసెంబరు నెలంతా సంతోషంగా గడుపుకొనుటను నేను తప్పుపట్టుటలేదు. సంవత్సరంలో డిసెంబరు కూడా ఒక నెలని నాకు తెలుసు. అందును బట్టి క్రైస్తవులనేకులు డిసెంబరులో ఎలా సంతోషిస్తారో అలాగే మిగిలిన నెలలలో కూడా క్రీస్తును ప్రకటిస్తూ సంతోషంగా ఉండుట మేలనిపించు కుంటుంది. మనం ఎల్లప్పుడును సంతోషంగా ఉంటే అది మన పిల్లల మానసిక వికాసానికి కారణమవుతుందని మానసిక వైద్య నిపుణులు ప్రకటించుట మనమనేక సార్లు పేపర్లలో, టి.విలలో చూస్తుంటాము. మనకైతే తండ్రియైన దేవుడు తన మహాకృపను బట్టి తనకుమారుడైన యేసుక్రీస్తును తెలియజేయు బైబిలును అనుగ్రహించుటచేత ఆయన యందున్న వారమై ఎల్లప్పుడును ఆనందింపబద్ధులము. మన తరం నుండైనా ప్రతినెల ఒకే విధంగా ఆనందించుటకు ప్రయత్నించు వారమైతిమా అదేవరవడిని మన పిల్లలు సైతం పాటించుదురనుటకు మనం ఎట్టి సందేహం పడనక్కరలేదు. క్రీస్తునందు ఒకనెల మాత్రమే ఆనందించుచూ మిగిలిన పదకొండునెలలు "అంతగా" ఆనందింపకపోతే, "అధికంగా" ఆనందించునది ఒకనెల, "సాదాసీదాగా" ఉండేవి పదకొండు నెలలు. ఆనందించే నెల సంఖ్య తక్కువ. సాదాగా గడిచే నెలల సంఖ్య ఎక్కువ. అలాగుండుట క్రీస్తునందు మేలా? అటువంటి వారి వలన క్రీస్తుకు కలుగు ఆధిక్యత ఏమిటి? ఆలోచించండి!

ప్రియులారా! మనమంతా ఎల్లప్పుడును క్రీస్తునందానందించాలి. ప్రతిక్షణం ఆనందంతో ఆయనను సాధ్యమైనంత వరకూ ప్రకటించువారముగా ఉండాలి. ఆయన తన శాంతిని మనకనుగ్రహించారు. కాబట్టి ఆ శాంతిని అనేకులకు మనం పంచాలి. ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి **"మరలా చెప్పుదును" ఆనందించుడి"** (ఫిలిప్పీ 4:4)-ఆమెన్ (అట్లవును గాక)

## ఇటంశెట్టి నారాయణరావు దంపతుల సహవాసంతో 2006 డిసెంబర్ 21న నర్సీపట్నంలో ఘనంగా జరిగిన పాస్టర్స్ ఫెలోషిప్ మరియు క్రిస్మస్ వేడుక

నర్సీపట్నం ఏరియా పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.సుందరరావు అధ్యక్షతన ఫెలోషిప్ మరియు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నర్సీపట్నం పరిసర ప్రాంత పాస్టర్లలో అనేకులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు పంచుకున్నారు. సుందరరావు కార్యక్రమాన్ని అందరికిని ఆమోదయోగ్యంగా జరిపించారు. అవకాశం గల పాస్టర్లందరూ వారి కుటుంబాలతో పాల్గొని ఫెలోషిప్‌కు నిండుదనం తెచ్చారు. రాత్రి 11 గం|| దాటిపోయిననూ అందరూ సహకరించి సంతోషంగా పాల్గొన్నారు. విశాఖలో గల బెతెస్థ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు ఇటంశెట్టి నారాయణరావు దంపతులు పాల్గొని అందరికినీ ఆదరణ కలుగునట్లు తమ సాక్ష్యం వాక్యంతో కలిపి చెపుతూ బలపరిచారు. నారాయణరావు దంపతులు నర్సీపట్నం ప్రాంతం వారని, వారు విశాఖలో తమ ఇన్‌స్టిట్యూట్‌లు నడుపుచున్ననూ, ప్రతి సంవత్సరం నర్సీపట్నం వచ్చి మమ్మందరనూ బలపరచుచున్నారని సుందరరావు చెప్పారు. ఆ దంపతులు ప్రభువు వారికి చేసిన మేలును అనేక చోట్ల ప్రకటిస్తూ, తమ యొద్దకు వచ్చువారిని ఎంతో ప్రేమ చూపుచూ ఆదరిస్తుంటారని, అక్కడున్న అందరూ అనుకునేమాట! ఆ రోజు కార్యక్రమానంతరం జరిగిన విందు నారాయణరావు దంపతులు ఏర్పాటుచేశారని చెప్పారు. ఆనాడు జరిగిన ప్రతి కార్యక్రమంలో నారాయణరావు దంపతుల పాత్ర ఎంతో వర్ణింపలేమని సుందరరావు పదే పదే గుర్తుచేశారు. క్రిస్మస్ సందేశం ఫెలోషిప్ సెక్రటరీ అందించారు. అంతటి సమయాభావ పరిస్థితుల్లో కూడా 'క్రైస్తవనాడు' పత్రికను గూర్చి వివరించుటకు సమయమిచ్చిన రెవ.సుందరరావుకు, పాస్టర్స్ ఫెలోషిప్ వారందరికినీ నారాయణరావు దంపతులకు 'క్రైస్తవనాడు' క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు.




"నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము (కీర్తన : 119:18)

## సంఘకాపరులు మరియు సువార్తికుల సదస్సు

**స్థలం :**

**టిఎన్ఆర్ ఫంక్షన్‌హాల్, దయాళ్‌నగర్, బిసిరోడ్,**
**కొత్త గాజువాక నుండి బాలచెరువు రూట్, విశాఖ- 26**

**తేదీలు :**

**2007 జనవరి 18, 19, 20 (గురు, శుక్ర, శనివారములు)**

**బైబిలు క్లాసులు సమయం :**

**ప్రతి ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు**



వర్తమానికులు:
**జిమ్ & డెబ్రా వాకర్**
(అంతర్జాతీయ సువార్తికులు)

**500 మంది దైవసేవకులకు మాత్రమే ప్రవేశము.**

**ఆకర్షణీయమైన 2007 క్యాలెండర్ కూడా కలదు.**

**ఈ సదస్సు కొరకు ప్రార్థించండి!**



కో-కన్వీనర్ :
**పాస్టర్. ఎస్. విక్టర్ డేవిడ్ గారు**
పెంతెకోస్తు చర్చి, గాంధీనగర్,
అనకాపల్లి, సెల్ : 9290622552,
ఫోన్ : 226115



కన్వీనర్
**పాస్టర్ వై.చంద్రశేఖర్ గారు**
ఫుల్ గాస్పల్ పెంతెకోస్తు చర్చి,
లక్ష్మీదేవిపేట, అనకాపల్లి, సెల్ :
9290457760, 9441293356

మునుపటి కంటే అధికమైన మేలు మీకు కలుగజేసెదను (యెహెజ్కేలు 36:11)

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

## అనకాపల్లి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎయుపిఎఫ్) అనకాపల్లి

దైవజనులకు, నాయకులకు, పెద్దలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రతి పాస్టర్ ఫెలోషిప్‌ల వారికి, క్రైస్తవ సంఘ విశ్వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- కార్యవర్గం మరియు సభ్యులు**


ప్రెసిడెంట్ :
**రెవ.డా||ఎ.ఎస్.జె.డి.వి. ప్రసన్నకుమార్**
సెల్ : 92466 12291, 98493 35351

సెక్రటరీ :
**పాస్టర్ కె.శ్రీనివాసరావు**
సెల్ : 9394425186, ఫోన్ : 224886

ట్రెజరర్ :
**రెవ.పి.జైపాల్‌బాబు**
సెల్ : 98493 21223, ఫోన్ : 292996

# నిత్యజీవమిచ్చు బైబిలు నేర్చుకుందాం! నేర్పుదాం! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

## బైబిల్ ప్రాముఖ్యత




**జ్ఞానుల నాలుక మనోహర మైన జ్ఞానాంశములు పలుకును.** సామెతలు 15:2

బైబిలు దేవుని గ్రంథమని, అందు గల లేఖనాల పరమార్థం మానవులందరును ఎరిగి తనను తెలిసికొందురని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. దేవుని ఉద్దేశాలను సం పూర్ణంగా ఎరుగుటకు దానిని దివారాత్రులు ధ్యానింప బద్ధులై యున్నాము. దేవుని ఉద్దేశాలను ఎరుగుట ఎలా? అలా బైబిలును పరిశోధిస్తే....

**కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చు ను. యెష 28:13**

దేవుడు తను చెప్ప దలచుకొన్నది ఒకేచోట చెప్పరని, కొంత ఒకచోట, మరికొంత ఇంకొక చోట ఉంటుందని, వాటిని వెతికి చదివి గ్రహించి ఒక వరుసక్రమములో చదువున ప్పుడే ఆయన ఉద్దేశ్యములు మనకు అవగాహనమగును. మన ఉద్దేశాలను అందులో జొప్పించరాదు. అది మనకు శ్రమ.

**ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశ్యములు వ్యర్థమ గును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్న యెడల ఉద్దే శములు దృఢపడును. సామె 15:22.**

పై లేఖన భాగం మనం గ్రహిస్తే ఆలోచన చెప్పువారు లేకపోతే ఉద్దేశాలు అవి మానవులవైనా, దేవునివైనను వ్యర్థమగునని తెలుస్తుంది. **మనం దేవుని గూర్చి ఆలోచించున ప్పుడు, దైవాలోచన కలిగి సత్యవాక్య మును సరిగా విభజించువానిగా ఉండవలెను.** లేనియెడల దేవుని వాక్యము కలిపి చెరుపబడి కుటుంబములకు కుటుంబములే నరక పాత్రులగుటకు అవకాశ మెక్కువ. బైబిలు నానా సమయాల లోను సుమారు 40 మంది వ్రాసినట్లు ఎవరు ఏ కాలమందును వ్రాసినను అవన్నియు ను ఒకే వ్యక్తి (దేవుని శక్తి) ఉద్దేశ్యమై నట్లును, ఒక్క అర్థమే వచ్చునట్లును, దేవునిని సంపూర్ణముగా ఎరుగుటకు తోడ్పాటు కలిగించునట్లును కనబడును. బైబిలునందు గల 66 పుస్తకముల పరమార్థం పరమాత్ముని తెలుపు సుళువైన మార్గము.

**దేవోక్తులు యూదుల పరము చేయబడెను. రోమా 3:2.**

దేవుని మాటలు యూదుల పలుకు దురని, వారిని దేవుడే ప్రత్యేక జనాంగ ముగా ఏర్పరచు కొన్నారని బైబిలు చదువువారికి తెలియని విషయం కాదు. అందు కారణంగా బైబిలు చదివి గ్రహిం చుటకు యూదుల రచనాశైలిని మనం గ్రహింపబద్ధులై యున్నాము. ఇశ్రాయేలీ యులు వ్రాయునప్పుడు జరిగిన విష యం ముందుగా వ్రాసి, దాని వివరణ తరువాత వ్రాయుదు రను సంగతి బైబిలు నందు మనకనేక చోట్ల కనిపించును.

బైబిలును విపులంగా తెలియజేస్తున్నందున అభినందిస్తున్న వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు.

## 4 ఆదికాండము

**దేవుడు-ఆకాశము క్రిందనున్న జలములొక చోటనే కూర్చబడి ఆరిన నేల కనబడు గాకని ఆజ్ఞ యియ్యగా ఆ ప్రకారమాయెను. దేవు డు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను. జలరాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను. అది మంచిదైనట్టు దేవుడు చూచెను.**

(ఆది 1:9,10,11)

ప్రియులారా!

పై వచనంలో ఆకాశం (శూన్యం) క్రింద ఉన్న జలము లన్నియూ ఒక్కచోట కూర్చబడినట్లు చూచాము. ఆ జలరాశికి సముద్ర ములని పేరు పెట్టినట్లును చూచాము. భవిష్యత్ జ్ఞానం ఎరిగిన దేవుడు మనుష్యులు ఏకమైయున్న జలరాశికి విడి విడిగా పేర్లు (సముద్రములకున్న పేర్లు) పెడతారని, వారు స్వతంత్రులు కనుక వారికి నచ్చిన పేర్లు పెట్టుకొనుటకు అనుమతిచ్చినట్లు దేవుడు సముద్రములు అని వ్రాయించారు. నేడు లోకమందు ఒక్కొక్క ప్రాంత జలరాశికి ఒక్కొక్క పేరుతో సముద్రాల్ని పిలుస్తున్నాము. కాని దేవుని దృష్టిలో జలరాశి అంతయును ఒక్కచోటనే కూర్చబడి యున్నది. ఈ సముద్రములన్నియు విడివిడిగా లేవని అవన్నియు కలిసేయున్నవని బైబిలు నందున్న మాట ఎప్పటిది? ఆలోచించండి! ఇది మన కన్నులకు ఆశ్చర్యము కాదంటారా? ఆది కాండము దేవుని ఆత్మవలన మోషే వ్రాసినదని బైబిలు చదువరులకు తెలిసినదే. మోషే, కాలం ఇప్పటికి సుమారు 4000 సంవత్సరాల క్రితం అని బైబిలు పండితుల అంచనా. ఆనాడు ఎటు విజ్ఞాన సాధనాలు లేవు, నేటివలె మోషేకు సముద్రాలన్నియు కలిసే ఉన్నవని విడివిడిగా లేవని చెప్పుటకు ఆస్కారము లేదు. ఇప్పుడున్నంత శాస్త్ర పరిజ్ఞానం అప్పటి దినాలలో ఉన్నదనుటకు అవకాశం లేదు. అటువంటప్పుడు సముద్రాలన్నియు ఒకే జలరాశి అని మోషే తన సొంతజ్ఞానంతో చెప్పలేదు. అందును బట్టి ఈ మహావిశ్వాన్ని కలిగించిన దేవుడే తన ఆత్మ ద్వారా బయలు పరచి మోషే ద్వారా వ్రాయించెనను మాట పూర్ణాంగీకారయోగ్యమైనదే సుమా!

పై వచనంలో ఆరిన నేల అని వ్రాయబడి ఉంది. ఆరిన నేల కనబడిన తరువాత ఆ నేలకు దేవుడు "భూమి" అని పెట్టెను అని చూచాము. ఈ మాటను ధ్యానిస్తే ఇదొక అద్భుతంగా మనకు కనబడుతుంది. నేలకు భూమి అని పేరు పెట్టడ మేమిటని గ్రహించు కుందాము. ఆరిన నేలపై జీవరాశులు అప్పటికి లేవు కాబట్టి దేవుడు ఆరిన నేల అని వ్రాయించారు. భవిష్యత్ ప్రణాళిక కల దేవుడు ఆరిన నేలపై సకల జీవరాశులను జన్మింపచేయు సంకల్పము చేత ఆరిననేలకు "భూమి" అని పేరు పెట్టినట్లు తెలుసుకొన బద్ధులైయున్నాము. ఎందుకనగా భూమి అంటే అర్థం మనమాలోచన చేస్తే, విపులీకరించి చూస్తే.... దేనియందు ప్రాణులుండునో అది భూమి. జీవులు నివాసము చేయుటకు యోగ్యమైనది గాన అది భూమి. నేలకు, భూమికి వున్న తేడా తెలుసుకున్నారని నమ్ముతున్నాను. ఆరిన నేల తరువాత కాలంలో ప్రాణులకు నివాసయోగ్యముగా ఆయన నిర్ణయించుటవలన దానికి 'భూమి' అని పేరు పెట్టెను.

**<u>ఆయన భూమిని కలుగచేసి సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా ఉండునట్లు ఆయన దానిని సృజింపలేదు. నివాసస్థలమగునట్లు దాని సృజించెను.</u>** (యెష45:18)

పై మాటలు ఆలోచించి చదువుట వలన ఆశ్చర్యం కలగాలి. ఆహా దేవుని జ్ఞానమెంత శోధింప శక్యముకానిది అనిపిస్తుంది. దేవుని ప్రేమించువారికి పరిశోధించుట శక్యమైనదై, సుళువుగా లోబడునదై మన హృదయాంతరంగాలను వెలిగించేదని, సుళువుగా అర్థంచేసుకొనేదని తెలుస్తుంది. దేవుని ప్రేమించువారికి అన్నియును అవగాహనములే. ఆయన అందరికిని తండ్రిగాన అందరిని కరుణించు కృపావాత్సల్యములు గలవాడై తనను వెదుకు వారికి తన ఉనికిని కనబర్చుకొనుటకు ఇష్టపడే వాడని ఆయనను ప్రేమించువారు తెలిసికొందురు.

పై వచనంలో చివరన అది మంచిదైనట్టు దేవుడు చూచెను అని వ్రాయబడింది. భూమి, అందున్నవియు, సముద్రములు అందున్నవియు సమస్తమును దేవుని ఆజ్ఞ ప్రకారము ఆయన చిత్తము ఆనాటి నుండి నేటి వరకు నెరవేరుస్తున్నాము. ఏవియు ఆయన ఆజ్ఞను ధిక్కరించుటలేదని మునుపటి సంచికలలో కొంత వివరణ చూసారు. మరింత వివరణ ముందుకు సాగుతుండగా వివరించబడుతుంది. భూమి అందున్న సముద్రములు అంతయు కలిపి నేడు "భూగోళముగా" మనము గుర్తించి తెలుసుకున్నాము. భూగోళమందున్నదంతయు దేవుని ఆజ్ఞను నెరవేర్చుట మనం తెలుసుకుంటున్నాము, తెలుసుకుంటూనే ఉంటాము. భవిష్యత్ జ్ఞానముగల దేవుడు ఆమాటను తన ఇల్లంతటిలో నమ్మకమైన వాడిగా పేరు పొందిన మోషేచే "ముందుగా వ్రాయించి భద్రపరచి" పరిశుద్ధ గ్రంథముగా మన తరాలకు, తరువాత తరాలకు అందించుచున్న దేవునికి మనపై ఎంతప్రేమ. మనం ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా? బైబిలు అంతటి ఉన్నతమైనదని గ్రహించి తెలుసు కొనుటకు ఇష్టపడుతున్నామా? బైబిలు తెలుసుకుందాం! ప్రభువిచ్చు మేలు పొందుదాం!!

**- వై.కె.రాజు**

(మిగతా తరువాయి సంచికలో)

**'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:**
**ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు**
**సెల్: 9866113513**

## యూత్ సెమిక్రిస్మస్ ఆరాధన

విశాఖపట్నం అగనంపూడి 'కల్వరి ప్రార్థనామందిరం'లో కాపరి రెవ.కె.ఎం.మోహన్‌రాజు ఆధ్వర్యంలో 'యూత్ సెమి క్రిస్మస్ ఆరాధన' ఘనంగా జరిగింది. వాక్యోపదేశకులుగా 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై.కె.రాజు తన ప్రసంగంలో యూత్‌కు అవసరమైన మానవ విజ్ఞానాన్ని దేవుని జ్ఞానంతో సరిపోల్చుతూ ప్రసంగించారు. దేవుని అనంతజ్ఞానంలో గల అనేక విషయాలు బైబిలునందున్నవని చూపించారు. మానవజ్ఞానం అత్యల్పమని అందును బట్టి యువత బైబిలును మతగ్రంథముగా కాకుండా అనంతమైన దేవుని జ్ఞానగ్రంథముగా తలచాలని ప్రబోధించారు. దేవుని అనంతశక్తిని వివరిస్తూ లేఖ నాధారాలు చూపిస్తూ మానవశక్తి చాల అల్పమని తెలుసుకోవాలని చెప్పారు. కూడిన విద్యార్థులైన యువత ఆ మాటలలో గల సత్యాలు తమనెంతో ఆనందింపజేసాయని చెప్పారు. ఇకపై బైబిలును మరింతగా తెలుసుకుని అనేకులకు తెలియ జేస్తామని చెప్పారు. అనంతరం కాపరి రెవ.కె.ఎం.మోహన్‌రాజు దంపతులు క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. జరపబడిన కార్యక్రమాలకు బహుమతుల ప్రదానం జరిగింది. యూత్‌ని సంఘటితంగా ప్రభువు నందు బలపరచుచున్న కాపరి మోహన్‌రాజు, సంఘపెద్దలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో తమకు చేయాలని ఉన్ననూ తమకున్న స్థితిని బట్టి జరిపించలేక పోవుచున్నామని చెప్పారు. ఈ విషయమై అందరూ ప్రార్థించాలని వేడారు. క్రీస్తును ప్రకటించుటయందు, అతిథులకు ఆతిథ్యమిచ్చుటయందును కావరి మోహన్‌రాజు దంపతులు బహు ఆసక్తిగలవారుగా ఉంటారని సంఘస్తులు వారిని గూర్చి సాక్ష్యమిచ్చారు. కావరి కె.ఎం. మోహన్‌రాజు వినయం, ప్రభువు నందు భక్తి, ఆసక్తే సంఘాన్ని ఇంతగా ప్రభువు అభివృద్ధి చేయుటకు కారణమని సంఘపెద్ద చెప్పారు.

తన స్థలంలో చిన్న చర్చి సొంతంగా నిర్మించి కావరి మోహన్‌రాజు ద్వారా ప్రభువును ప్రకటింపజేయుటకు కారణమైన సంఘ పెద్ద వెంకట్రావు మరియు వారి కుటుంబస్తులకు ప్రభువునందు గల ఆసక్తి అభినందించదగినది.

**ఉచిత బైబిల్ పుస్తకములు**

**ఎస్.విజయ్‌ప్రకాష్**
సువార్తికులు

**బైబిలుకు సంబంధించిన పుస్తకాలు, క్రైస్తవ సాహిత్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయబడును**

**డోర్ నెం. 58-11-18, సంజీవయ్యనగర్, రాజమండ్రి,**
**ఫోన్ : 0883-2463541, సెల్ : 9346952065**

# క్రీస్తును ఆరాధించుటయే 'క్రిస్మస్'

క్రైస్తవనాడు పాఠకులందరికి శుభములు మరియు క్రిస్మస్ శుభ వందనములు తెలుపుతూ..... మీకోసం ఈ క్రిస్మస్ సందేశం

తూర్పు దేశపు జ్ఞానులు యెరూష లేమునకు వచ్చి బెత్లెహేములో వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానంద భరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి బంగార మును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి.

మత్తయి 2: 3,10,11.

జ్ఞానులు ఎవరు? ఖగోళ శాస్త్రజ్ఞులు అని చరిత్ర తెలుపు సత్యం. క్రీస్తు పుట్టిన ప్రదేశాన్ని చూపించిన నక్షత్రమును ఈజ్ఞానులు అన్వేషించి, పరిశోధించిన ఘనులు దీనికాధారం బైబిలు స్పష్టంగా తెలియజేస్తుంది.

ఆయనను చూచుచున్నానుగాని
ప్రస్తుతమున్నట్టుకాదు
ఆయనను చూచుచున్నానుగాని
సమీపమున నున్నట్టుకాదు
నక్షత్రము యాకోబులో ఉదయించును
రాజదండము ఇశ్రాయేలులో నుండి

లేచును. సంఖ్యా 24:17 క్రీస్తు పుట్టుకను గూర్చి యెషయా ప్రవక్త 700 సం॥ పూర్వమే ప్రకటించాడు. అందులో దేవుని ఉద్దేశ్యం లోకముపట్ల ఎంతో గొప్పదిగా గమనించగలం "ఏలయనగా మనకు శిశువు పుట్టె ను. మనకు కుమారుడు అను గ్రహిం పబడెను. ఆయన భు జము మీద రాజ్య భార ముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యు డగు తండ్రి సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. "యెషయా9:6



జ్ఞానులు, ప్రవక్తలు దేవుని గూర్చి ప్రకటించుటకు ఆరాధించుటకు గల కారణాలు, సత్యాలు కొన్ని గమనించగలరు.

**జ్ఞానులు సాగిల పడిరి:–** ఆయన దేవుడు అని వారు గుర్తించారు. కాబట్టి తాము గర్వపడక తగ్గించుకొని మంచి మనుషులుగా దేవుని యందు భయభక్తులు కలిగిన వారుగా సాగిలపడి మ్రొక్కారు.

**జ్ఞానులు పూజించిరి:–** మనుషులు పూజించేది దేవున్నే దేవుడొక్కడే పూజార్హుడు. మనుషులు దీవించబడాలంటే శాంతి, సమాధానం పొందాలంటే దేవున్ని పూజించాలి. మానవులమైన మనము మోక్షం పొందాలంటే మోక్ష ప్రదాతను ఆరాధించాలి. కాబట్టి జ్ఞానులు యేసుక్రీస్తును పూజించారు.

**తమ పెట్టెలు విప్పిరి:–** పెట్టెలు విప్పడం వారు తమ హృదయాలు తెరువడమే. మానవులు తమ హృద యమనే పెట్టె తెరచినప్పుడే హృదయ పూర్వకమైన అర్పణ దేవు నికి చెల్లించ గలరు. అప్పు డు వారి హృ దయాలలో ఆత్మ స్వరూపియైన దేవుడు నివాసముండి వారిని ఆశీర్వదిస్తాడు. అందుకే జ్ఞానులు పెట్టెలు విప్పియున్నారు.

**బంగారము సమర్పించిరి:–** బంగారం ను క్రీస్తుకు సమర్పించుటలో జ్ఞానులు ఆధ్యాత్మిక సత్యాన్ని ఖచ్చితంగా తెలియ జేశారు. బంగారం రాజరికమునకు గుర్తు. యెషయా, జ్ఞానులు "అందుకే అయన మీద రాజ్యభారముండును. రాజదండము, ఇశ్రాయేలులోనుండి లేచును అని తెలియ జేశారు. కాబట్టి ఈయన రాజు, క్రీస్తు రాజాధి రాజు.

**సాంబ్రాణి సమర్పించిరి :** జ్ఞానులు క్రీస్తును ఒక ప్రధాన యాజకుడిగా వారు గ్రహించారు. తండ్రియైన యెహోవా దేవుడికి లోకమానవాళికి మధ్యవర్తిగా, యాజకుడిగా ఆయన పనిచేయుటకు తండ్రికి మారుగా భూమీమ్మద జన్మించాడని సాంబ్రాణిని అర్పించారు. సాంబ్రాణి వేసేది యజమానుడే. అనగా క్రీస్తు యాజకుడు, మన పక్షాన యాచనలు చేయువాడు.

**బోళము సమర్పించిరి :** జ్ఞానులు బోళమును సమర్పించుటలో లోకములో సమస్త మానవాళి కొరకు యేసుక్రీస్తు మరణించు మరణకరమైన శరీరమును, కుళ్ళిపోకుండా శరీరమునకు పూయు పరిమళమును సూచిస్తుంది. కాబట్టి యేసుక్రీస్తు భూమీమ్మద ఉన్న సమస్త మనుష్యుల పాపములకొరకే శిలువలో మరణించుటకు లోకములో పుట్టాడు. అంతేకాదు మరణించి లేఖనముల ప్రకారము మూడవదినమున లేస్తాడు. అనే సత్యాన్ని ఆనాడు జ్ఞానులు కనుగొన్నారు అందుకే మనసారా క్రీస్తును ఆరాధించాడు.

ఆరాధించే హృదయం క్రీస్తును రాజుగా, దేవునిగా అంగీకరించే మనసులేని రాజైన హేరోదు చనిపోవలసి వచ్చింది. హేరోదు గురించి జోసిఫన్ అనే చరిత్రకారుడు ఇలా వర్ణించెను. హేరోదు నక్కలా వచ్చాడు. (అప్పటికే 70 మందిని చంపాడు) సింహంలా పాలించాడు, కుక్కలా చచ్చాడు. కాబట్టి క్రీస్తు పుట్టుకలో దాగియున్న ఆధ్యాత్మిక సత్యాన్ని గ్రహించి జ్ఞానులవలె దేవుని ఆరాధించి, ఒప్పుకొని విడిచిపెట్టి దేవుని కనికరము పొంది ఆత్మరక్షణ స్వీకరించి జ్ఞానులవలె అత్యానందభరితులముగా నిత్యం జీవించాలని, నిత్యజీవము పొందవలెనని మనందరిని ప్రేమించిన దేవుడు ఈ క్రిస్మస్‌ను ఒక గొప్ప బహుమానంగా ఇచ్చాడు.

దేవుడ్ని దేవుడిగా అంగీకరించపోతే ఆత్మీయ మరణం
అంగీకరించి ఆరాధిస్తే ఆనందం
అదే క్రిస్మస్! దేవుడు మిమ్ములను దీవించునుగాక!!

**- పాస్టర్ మాదం భాస్కర్**
(కడప జిల్లా)

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్నియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టీఫిన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు 2007

**అడుగిడుదాం-అడుగిడుదాం**
**ఈ నూతన సంవత్సరములో**
**తొలి పలుకులు స్వచ్ఛముగా**
**తుది వరకు క్రీస్తులో సాగాలని**
**పాత సంవత్సరానికి వీడ్కోలిస్తూ**
**కొత్తదనానికి స్వాగత మిద్దాము**
**వేల పుష్ప మక రందాలన్ని**
**తీయ తెనియ లివ్వగా**
**ఆకాశంలో హంసలు ఎన్నో**
**వింజా మరలు వీయగా**
**నీలి నీలి తారలు ఎన్నో**
**నీ ముంగిట ఝల్లులుగా**
**నిత్య నూతన కాంతులు నీపై**
**సుగంధ హారతు లివ్వగా**
**చిగురాకులు చిరుగాలులు**
**కొత్త ఊపిరి పోయగా**
**అందుకొనుము ఆనందముగా**
**ఈ నూతన సంవత్సర**
**శుభాకాంక్షలు.**

ఇట్లు
ప్రభు సేవలో మీ సోదరుడు
**పాస్టరు కొలగాని శ్రీనివాసరావు**
అనకాపల్లి
కార్యదర్శి
యునైటెడ్ పాస్టర్స్ పెలోషిప్
మరియు, డైరెక్టర్ : క్రైస్తవ వివాహ వేదిక, అనకాపల్లి

# మీరు ఆనందభరితులు కావాలి!

రెండువేల సంవత్సరాల క్రితం...

ఈ భూలోకానికి నడిబొడ్డు లాంటి యూదా దేశంలో బెత్లెహేం నగర పొలిమేరల్లో రాత్రివేళ తమ గొర్రెలను కాచుకొంటూ ఉండగా..

ఒక స్వర్గలోకపు దేవదూత వారికి ప్రత్యక్షమై "మహా సంతోషకరమైన మంచివార్త ఒకటి మీకు చెబుతా" నన్నాడు.

ఆ వార్త ఎవరికి సంతోషకరం? "సర్వలోకానికీ సంతోషకరం" అన్నాడు దేవదూత! "సర్వలోకానికీ సంతోషకరం" అంటే?? ఈ భూమీమ్మద ఉన్న అన్ని దేశాల ప్రజలకూ సంతోషకరం. అన్ని జాతుల వారికీ, అన్ని మతాల వారికీ, అన్ని కులాల వారికీ సంతోషకరం ఆ వార్త!

ఏమిటీ అంత సంతోసకరమైన వార్త?

"నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు ఈయన ప్రభువైన క్రీస్తు"– అదీ ఆ మహాసంతోషకర వార్త! యేసు జననం, అందరికీ సంతోషకరం! ఎందుకని? ఆయన జననం ద్వారా అందరికీ ప్రయోజనం ఉంది, అందరికీ లాభం ఉంది!

మోక్షసాధన కోసం ప్రయాసపడుతున్న వారికి, కృషి చేస్తున్నవారికి యేసు జననం ఎంతైనా లాభకరం. ఎందుకంటే ఆయన సిలువ మీద వ్రేలాడి, మరణించి, తిరిగి లేవడం ద్వారా సర్వలోక పాపాలనూ పరిహరించాడు. ఆయన మీద విశ్వాసం ఉంచేవారి పాపాలు తొలగిపోతాయి. వారికి మనశ్శాంతి కలుగుతుంది. మోక్షం భాగ్యం కలుగుతుంది. "పాపములు క్షమించుటకు భూమి మీద నాకు అధికారం ఉంది" అన్నాడు, యేసుప్రభువు (మార్కు 2 : 10)

అనారోగ్యంతో బాధపడేవారికి కూడా యేసు జననం గొప్ప శుభవార్తే! ఎందుకంటే ఆయన సిలువమీద వ్రేలాడి మరణించినప్పుడు మన రోగాలకోసం కూడా చనిపోయాడు. "ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థతనొందితిరి" అని బైబిల్ సెలవిస్తున్నది. (1పేతురు 2 :24)పాపాలూ రోగాలు మాత్రమే కాదు – మనుష్యులను బాధించే ప్రతి సమస్యనూ యేసు పరిష్కరిస్తాడు. మొట్టమొదట యేసు తాను చిందించిన పవిత్రరక్తం ద్వారా మనుష్యులను దేవునితో సమాధాన పరుస్తాడు. యేసురక్తం ద్వారా తమ పాపాలను కడుక్కున్న వారు దేవుని పిల్లలు అవుతారని బైబిలు చెబుతుంది. నీవు దేవుని కూమారుడివి, దేవుని కుమార్తెవు అయిపోయాక– ఇక మీకు సమస్య ఏమిటి?

అన్ని సమస్యలూ మీ ముందు ఓడిపోతాయి. అన్ని సమస్యల మీదా దేవుడే మీకు విజయాన్ని ఇస్తాడు. ఆర్థిక ఇబ్బందులు, మానసిక అశాంతి, చెడు అలవాట్లు, ఇలాంటి బాధలన్నిటి నుండి యేసు తన బిడ్డలను విడిపిస్తాడు.

ఇంత గొప్ప విడుదలను పొందటానికి మనం నయాపైసా ఖర్చు పెట్టనక్కరలేదు – ఎక్కడికీ వెళ్ళనక్కరలేదు.

"యేసు నా పాపాల కోసం చనిపోయి లేచాడు" అని నమ్మితే చాలు! "యేసూ! నా పాపాలు క్షమించి నన్ను నీ బిడ్డగా చేసుకో" అని ప్రార్థిస్తే చాలు! ఆరోగ్యం మనశ్శాంతి, మోక్షరాజ్యం మనసొత్తు అయిపోతాయి! ఇంత గొప్ప రక్షకుని జననం సర్వలోకానికీ సంతోషకరం కాదూ?

ఈ సర్వలోకాన్నీ, సర్వవిశ్వాన్నీ సృష్టించి, పరిపాలిస్తున్న దేవుడు, మనల్ని రక్షించడానికి మనకోసం యజ్ఞంగా మరణించి లేవడానికి, ఈ లోకానికి రావడమే క్రిస్మస్!

యేసు ఈ లోకానికి వచ్చాడు–ఆయన మీ హృదయంలోనికి కూడా రావాలని ఆశిస్తున్నాడు. యేసును మీ హృదయంలోనికి చేర్చుకొనండి...అప్పుడు మీ జీవితమే ఓ పండుగ అవుతుంది!

క్రీస్తును మీ సొంత రక్షకునిగా నమ్ముకోవడానికి మీరు ఇష్టపడుతున్నట్లయితే దయచేసి మాకు తెలియజేయండి. మేము మీ కొరకు ప్రార్థన చేస్తాము. ఈ సత్యమార్గాన్ని, అతి సులభమైన ఈ మోక్షమార్గాన్ని మీకు మరింత విపులంగా తెలియజేస్తాము.

**– అద్దంకి రంజిత్ ఓఫీర్**


# డిసెంబర్ 20 నుండి 29 మధ్య మూడు మందిరాల ప్రతిష్ట

## బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ యుపిఎఫ్ ఫౌండర్ & ప్రెసిడెంట్



Bishop Dr. K. John Peter
Founder & President
United Pastor's Fellowship, Visakhapatnam

## డిసెంబర్ 22, క్రీ॥శ॥ 2006 కొండకర్ల, అనకాపల్లి దరి, విశాఖ జిల్లా




కొండకర్ల, అనకాపల్లి ఆంధ్రాబాప్టిస్ట్ ఆలయము, (ఇన్‌సెట్లో అంతర్భాగం)

విశాఖ జిల్లాకే స్వతంత్ర ప్రతిపత్తి గల చర్చిలలో మంకుంటాయంవానం కొండకర్లనందున్న యుపిఎఫ్ క్వయర్ వారి ఆంధ్రా బాప్టిస్టు ఆలయము.

కొండకర్ల యుపిఎఫ్ క్వయర్ వారికి అత్యద్భుతంగా బాహ్య, అంతర్నిర్మాణాలు గావించుకున్న మందిరాన్ని బిషప్ డా॥కె.జాన్‌పీటర్, యుపిఎఫ్ ఫౌండర్ & ప్రెసిడెంట్ వారిచే ప్రారంభింపజేసి వాక్యోపదేశం చేయించిన యేసుక్రీస్తుని కృప. ఆయన కృపను ఏమని వర్ణింపగలం? కొండకర్ల ప్రాంతీయులు ఆ మందిరాన్ని చూసి ఆశ్చర్యచకితులైనారు. వారే కాదు ఆ మందిరాన్ని ఎవ్వరు చూసినా ఆశ్చర్యచకితులవుతారనుటలో ఎటువంటి అనుమానమక్కరలేదు. ఆ మందిర బాహ్యరూపం ఎంత సుందరమో అంతకు రెండింతలు లోపలి రూపం కలిగివుంది. సొంతంగా కలిగిన సంఘాలలో ఇంతటి మందిరాన్ని ఎవరూ ఎక్కడా ఇంతవరకూ చూసుండకపోవచ్చును. మందిరాన్ని సొంతం నిర్మింపజేసి ప్రతిష్టించిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌కు గల యేసుక్రీస్తు మనసును వర్ణింపశక్యమా అని వచ్చిన వారనేకులు చెప్పారు. మందిర అంతర్భాగం చూసిన వారందరూ ఇంతటి గొప్ప నిర్మాణాత్మకమైన మందిరాన్ని పొందిన యుపిఎఫ్ క్వయర్ వారిని అభినందించారు. మరికొందరైతే జాన్‌పీటర్ వారినెంత ప్రేమించారో ఈ మందిరాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు.

కొండకర్లలాంటి గ్రామంలో యవ్వనస్తులు, క్వయర్‌కు కావలసిన అన్ని రంగాలలో అనుభవం వున్నవారు ఉండుట ఆశ్చర్యమే! పాటలు పాడే యువతీ, యువకులు, సంగీతాన్ని ఇచ్చే అన్ని రకాల వాయిద్యకారులైన యువకులు ఒకే గ్రామంలో ఉండుట, వారంతా విద్యావంతులు స్నేహితులుగా ఉంటూ కార్యక్రమాన్ని ఎంతో సమర్థవంతంగా నడుపుట గొప్ప విషయమే! అలా ఒకేచోట 'క్వయర్' మొత్తం ఉండుట, వారు యుపిఎఫ్ క్వయర్‌గా పిలువబడుట వారికి ఎంతో మేలు చేసింది. ఆ మేలుకు సాదృశ్యరూపమే అత్యద్భుత మందిర నిర్మానానికి శ్రీకారం చుట్టిందనుట అతిశయోక్తి కానేరదు. కొండకర్ల యువతకు ఇకపై ప్రభువునందు ఎంతో బాధ్యత పెరిగింది. మందిరం కట్టించుకొని ప్రారంభించుట క్రీస్తు విషయంలో సర్వసాధారణం. మందిరాన్ని సంపూర్ణంగా క్రీస్తు కొరకు ఆత్మలతో నింపుటనే భారం ఇకపై వారి ముందున్నదని ఎరిగిన వారై వుండాలి. వారే కాదు ఎవరైనా మందిరాన్ని నింపువారిగా ఉండాలి. లేనియెడల అవన్నియును అలంకార ప్రాయములై మిగిలిపోతాయి. ఇప్పటికే అనేక చోట్ల మందిరాలు అలంకారముగానే మిగిలియుండుట మనలో అనేకులకు తెలిసే ఉంటుంది. అలంకార ప్రాయమైన వాటివలన క్రీస్తుకు ఏమి ప్రయోజనం? మందిరాన్ని అనేకులకు ఆశీర్వాదకరమైన ప్రార్థనామందిరంగా మలచుట మేలు. కొండకర్ల యువత దేవునియందు భయభక్తులు గలవారని, వారు మందిరాన్ని క్రీస్తుకోరుకునే విధంగానే మలచుతారని కూడిన పెద్దలందరూ చెప్పుకొనుట వారికి క్రీస్తునందు ఆశీర్వాదమే!



## డిసెంబర్ 20, క్రీ॥శ॥ 2006, యలమంచిలి, విశాఖ జిల్లా




యేసుక్రీస్తు ప్రార్థనా సహవాసము,యలమంచిలి

యేసుక్రీస్తు ప్రార్థనా సహవాసము, ఎన్.టి.ఆర్. కాలనీ, యలమంచిలి, విశాఖ జిల్లాలో మందిరం ప్రతిష్టించిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్, పాస్టర్ వై.కె.స్టీవెన్ ప్రభువునందు బలపడుటకు, సువార్త పరిసర ప్రాంతాలలో ఘనంగా ప్రకటించుటకు ప్రతిష్టించబడిన మందిరం సంపూర్ణ సహకారి అవుతుందనుటలో ఎటువంటి సందేహం పడక్కరలేదు. మందిరం కట్టబడిన విధానం ఆ పరిసర ప్రాంత క్రైస్తవులకు సంతోషాన్నిస్తుందనుట అతిశయోక్తి కాదు. డా॥జాన్‌పీటర్‌చే ప్రతిష్టింపజేసుకుని, ఆయనచే అద్భుత ప్రసంగాన్ని ఊరి వారందరికినీ వినిపింప జేసిన స్టీవెన్ ఎంతో అదృష్టవంతుడని పాల్గొన్న పరిసర ప్రాంత సువార్తికులు, విశ్వాసులు సంతోషంగా చెప్పారు.

పాస్టర్ వై.కె.స్టీవెన్‌కు పెళ్లి మరియు మందిరం రెండూ ఒకే సంవత్సరం ఏర్పాటు చేసిన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఏమని వర్ణింపగలం. ఇదే విషయాన్ని యుపిఎఫ్ సన్నిహితులైన వై.స్టీవెన్ విశాఖవారు అక్కడున్న వారికి గుర్తుచేశారు.

పరిసర ప్రాంత క్రైస్తవులు ఊరివారు సంతోషంగా పాల్గొని మందిర ప్రతిష్టా కార్య క్రమాన్ని జయప్రదం గావించారు.

## డిసెంబర్ 29, క్రీ॥శ॥ 2006 ఉప్పరాపల్లి, యలమంచిలి, విశాఖ జిల్లా

ఉప్పరాపల్లి యలమంచిలి దరినున్న చిన్న కుగ్రామం. పరిసర ప్రాంతాలు అటువంటి గ్రామాలే! క్రైస్తవ మందిరాలు అంతంతమాత్రమే! అటువంటి చోట కూడా అద్భుతంగా సువిశాలంగా అగాపే ప్రార్థనామందిరం ప్రతిష్టించిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్, యుపిఎఫ్ ఫౌండర్ & ప్రెసిడెంట్, విశాఖపట్నం

కె.డేనియల్ పాస్టరుగా ఉప్పరాపల్లి పరిసర ప్రాంతవాసులకు సుపరిచితులే! అదే ఊరిలో అతి చిన్నదైన తాటాకు మందిరమే ఆయనకు క్రీస్తు సువార్తను క్రైస్తవులకు చెప్పుచోటు. ఆయన యందు క్రీస్తుకనబరిచిన ప్రేమకు చిహ్నామే 'అగాపే ప్రార్థనామందిరం'. మందిర నిర్మాణము ఉప్పరాపల్లి ప్రాంతవాసులైన క్రైస్తవులు, పరిసర ప్రాంతవాసులు ఊహించనిది. పాస్టర్ కె.డానియేలు కూడా 2006లో అటువంటి మందిరంలో ఆ ఊరిలో క్రీస్తును బోధిస్తానని ఊహించివుండరు. ఎవరూ ఊహించని ఆశ్చర్యకార్యాలు చేయువారే ప్రభువైన యేసు క్రీస్తు. అటువంటి కార్యమేదైనా క్రీస్తు కొరకు చేయుటకు నేనున్నానని అభయమిచ్చి జరిపించువారే యేసుక్రీస్తు మనసున్న బిషప్ డా॥కె.జాన్ పీటర్ అని తెలియని క్రైస్తవులు బహు తక్కువని, విశాఖలో ఆయనను తెలియనివారెవరుంటారని అక్కడున్న క్రైస్తవులనుకునే మాట! మందిరనిర్మాణం, ప్రతిష్టాకార్యక్రమం చూసిన ఊరివారు ఆ మందిరం ఊరికి వెనుక ఉంది గానీ అంతటి గొప్ప మందిరానికి ఊరికి ముందర స్థలమేర్పాటు చేసినా బాగుండేదని అనుకుంటున్నారు. పాస్టర్ కె.డానియేల్‌కు మందిర ప్రతిష్టతో గురుతర బాధ్యత అప్పగించబడింది. క్రీస్తుకు ఆత్మలను సంపాదించుటలో మందిరాన్ని ఎంతవరకు సద్వినియోగం చేసుకుంటారో వేచి చూడాల్సిందే! మందిరాలను ప్రతిష్టించి పాస్టర్లకు బాధ్యతలను పెంచుతూ క్రీస్తుకు ఆత్మలను సంపాదించు పనిలో వారిని పరుగు పందెంలో నిలబెడుతున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్ కుటుంబం, మరియు ఆయన స్థాపించిన యుపిఎఫ్‌లో వున్నవారు, ఆయన సహకారులు ఎంతో ధన్యులు. క్రైస్తవులందరూ ఆ విధంగా ఉండే రోజులు ఇప్పుడే రావాలని మనమంతా కూడి ప్రార్థిద్దాం.



అగాపే ప్రార్థనామందిరం, ఉప్పరాపల్లి

## చలికాలంలో కడుబీదలకు రగ్గులు పంచిన యు.పి.ఎఫ్.



ఫుట్‌పాత్‌లపై నివాసముంటున్న అభాగ్యులకు రగ్గులు పంపిణీ చేస్తున్న యుపిఎఫ్ సభ్యులు

2006 డిసెంబర్ 20 రాత్రి **200 రగ్గులను** విశాఖ, గాజువాక, సింహాచలం పరిసర ప్రాంతాలందు రాత్రివేళలో ఫుట్‌పాత్ లపై పడుకున్న కడుబీద లకు యుపిఎఫ్, విశాఖ వారు పంచారు. అంత రాత్రి వేళలో వారికి రగ్గులను పంచునపుడు వారి కళ్లలో ఆనంద భాష్పాలు జాలువారాయి. ఒకింత వారు ఆశ్చర్యపడ్డారు. కొందరు కన్నీతో తమకు రగ్గులు పంచువారితో... ఇంత రాత్రివేళ చలిలో మాకు రగ్గులు, ఇవ్వాలని, మాకు చలి వలన కలిగిన బాధ నుండి విముక్తినివ్వాలని ఆలోచించి పంచుతున్న వ్యక్తి ఎవరని అడిగారు. మా గురించి కూడా ఆలోచించువారు విశాఖలో వున్నారా? అని అడిగిన పుడు వారి కళ్లు చెమర్చాయి. ఆ మంచి మనసున్న మారాజుకి మా నమస్కారాలు చెప్పండయ్యా అన్న వారి విన్నపం మర్చిపోలేనిది. బిషప్ డా॥కె.జాన్ పీటర్ ఇటు వంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయుటకు దేవుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఇవ్వాలని ఆయన పేరు చెప్పిన తరువాత వారన్న మాట! వారి మాటలలో ఎంతో నిజాయితీ కనిపించింది. మనం కూడా మన చేతనయి నంత మట్టుకు ఇటువంటి కార్యక్రమాలు చేయబద్ధులమే! బిషప్ డా॥జాన్ పీటర్ మరియు వారి సేవా కార్యక్రమాల కొరకు దేవునిని ప్రార్థిద్దాము.

సమాధానము లేని సమయమున సమాధానం సమాధానమని వారు చెప్పుదురు - యిర్మియా

Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16